# విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

- నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ ప్రభుత్వం




పరిగి: విద్యాసంస్థల బంద్‌లో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తాండూరు, జూలై 4: భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం తాండూరు నియోజకవర్గంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ సంపూర్ణమైంది. తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల తరగతులను ఎస్ఎఫ్ఐ నేతలు బహిష్కరింపజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ తాండూరు డివిజన్ అధ్యక్షుడు దీపక్‌రెడ్డి మాట్లాడుతూ లీకులకు కారణమైన ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలన్నారు. పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. విద్యా సంస్థల మూసివేతను ఆపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వీజేఎస్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, పీవైసీ, వైజేఎస్, ఏఐపీఎస్‌యూ విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

పరిగి: నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ డిమాండ్ చేశారు. వివిధ సంఘాల పిలుపు మేరకు గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్, నెట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ విఫలమైందని ఆరోపించారు. ఎన్‌టీఏను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యా సంస్థల బంద్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట్‌రమణ, శివ, ప్రవీణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి కృషి.. నేటి ఫలితం



జాతీయ రహదారి నుంచి బొంరాస్‌పేట వరకు రోడ్డుకు ఇరువైపులా వెలిసిన పచ్చదనం

బొంరాస్‌పేట, జూలై 4 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం పచ్చదనం పెంపునకు చేపట్టిన హరితహారం కార్యక్రమం నేడు ఎంతో మంచి ఫలితాలను ఇస్తుంది. ఆనాడు మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి అధికారులు గట్టిగా కృషి చేయడంతో వాటి ఫలితాలు నేడు కనిపిస్తున్నాయి. హరితహారంలో జిల్లా అధికారులు ఎక్కువగా రహదారి ప్లాంటేషన్‌కు ప్రాముఖ్యం ఇచ్చారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లను గుర్తించి వాటికి ఇరువైపులా నీడనిచ్చే మొక్కలను నాటించారు. ప్రతి గ్రామానికి ట్యాంకర్‌ను సమకూర్చడంతో వేసవిలో నీరందించి మొక్కలను కాపాడడంతో నేడు అవి పెరిగి పెద్దయి రోడ్లకు కొత్త అందాలను తెచ్చాయి. బొంరాస్‌పేట మండల కేంద్రం నుంచి జాతీయ రహదారి వరకు రెండు కిలోమీటర్ల దూరం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు వేల మొక్కలను హరితహారంలో నాటారు. పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య వాటిని కాపాడటానికి ఎంతో కృషి చేశారు. ఎండిపోకుండా ట్యాంకరుతో నీళ్లు పోయించి సంరక్షించారు. ఒకప్పుడు బోసిపోయినట్లుండే బొంరాస్‌పేట రోడ్డు నేడు పచ్చని చెట్లతో కళకళలాడుతూ ప్రయాణీకులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి.

### హరితహారంతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

### మొక్కల సంరక్షణకు కృషి చేశాం



హరితహారంలో జాతీయ రహదారి నుంచి బొంరాస్‌పేట వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు వేల మొక్కలు నాటాం. మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్‌తో నీళ్లు పోసి కాపాడాం. చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాం. రెండువేల మొక్కలు బతికి పెద్దగా అయ్యాయి. కష్టపడి కాపాడినందుకు ఫలితం కనిపిస్తుంది.

–వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి, బొంరాస్‌పేట

## ఎస్పీని కలిసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



పరిగి, జూలై 4: వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డిని గురువారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని సన్మానించి మొక్కను అందజేశారు. ఎస్పీని కలిసిన వారిలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, సీనియర్ నాయకులు పి.వెంకటయ్య, కె.వెంకట్‌రామకృష్ణారెడ్డి, బి.రవికుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి..



పరిగి, జూలై 4 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం పరిగిలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వార్ల ఆంజనేయులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గొర్రెకాపరుల సంఘం డైరెక్టర్ కె.మల్లేశ్, సీనియర్ నాయకులు వై.మల్లేశం, కె.లక్ష్మణ్ తదితరులు కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నఘటనపై విచారణ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీధర్

కులకచర్ల, జూలై 4 :మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనపై తహసీల్దార్ మురళీధర్ గురువారం పాఠశాలకు వెళ్లి ఎస్‌వో దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో విచారణ నిర్వహించారు. ఆత్మహత్యాయత్నానికి కారణం ఏమిటని ప్రశ్నించగా హాస్టల్‌లో విద్యార్థిని ఉండటానికి ఇష్టం లేకనే ఈ పనిచేసినట్టు విచారణలో తేలింది. తల్లిదండ్రుల బలవంతం తోనే హాస్టల్‌లో ఉండేదని, ఇంటికి వస్తానని చెబితే వారి తల్లిదండ్రులు వద్దు అక్కడే ఉండి చదువుకొమ్మని చెప్పగా తాగే నీటిలో బ్లీచింగ్ పౌడర్‌ను కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలిపారు. వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్/బొంరాస్‌పేట, జూలై 4: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల పరిధిలో ఆయన పర్యటించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌తో కలిసి బీటీ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనుల ప్రారంభంతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కొడంగల్ మండలంలోని లక్ష్మిపల్లి బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రుద్రారం గ్రామంలో బ్రిడ్జి రోడ్డు, దౌల్తాబాద్ మండలంలో బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేపట్టారు. అనంతరం పట్టణంలోని నివాసంలో కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల, కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమాల్ మండలాల పరిధిలోని 205మంది లబ్ధిదారులకు రూ. కోటి39లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యూసూఫ్, నందారం ప్రశాంత్, శివకుమార్, సాయిలు, ఆనంద్‌రెడ్డి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అలాగే బొంరాస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు కల్యాణలక్ష్మీ చెక్కు లను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం రూ.23 కోట్లతో మహంతిపూర్ గ్రామానికి నిర్మించే బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, అన్ని గ్రామాలకు రహదారులను నిర్మిస్తామన్నారు. కార్యక్రమం లో డీటీ రవి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహులుగౌడ్, శేఖర్, పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సింహులునాయుడు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట: కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

కాగా ఇటీవల మృతిచెందిన దుప్‌చెర్ల గ్రామానికి చెందిన నాగప్ప, బొంరాస్‌పేటకు చెందిన కుమ్మరి దస్తయ్య కుటుంబాలను తిరుపతిరెడ్డి పరామర్శించారు.

## వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ




కొడంగల్, జూలై 4: సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. గురువారం పట్టణంలో డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలతో పాటు వ్యక్తిగత శుభ్రతలను పాటిస్తే చాలా వరకు వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణితో పాటు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి సన్మానం..



పరిగి, జూలై 4: ఐదేండ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా పరిగి మాజీ ఎంపీపీ కరణం అరవిందరావును గురువారం సాయంత్రం పరిగిలోని శ్రీ సత్యసాయి ధ్యాన మందిరంలో శ్రీ సత్యసాయి సేవా సమితి వారు ఘనంగా సన్మానించారు. సాయంత్రం సంకీర్తన అనంతరం మాజీ ఎంపీపీ అరవిందరావును శాలువా, పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అనంతరావు, శివలింగం, గాంధీ, వేణుగోపాల్, విజయసాయి, ప్రేమ్‌సాయి, సుజాత, సుమలత, నాగలక్ష్మీ, విజయలక్ష్మీ, స్వప్న పాల్గొన్నారు.

### పరిగి మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో శ్రీనివాస్

పరిగి, జూలై 4 : పరిగి మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో ఎ.శ్రీనివాస్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీల పదవీకాలం ముగియడంతో మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రత్యేకాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

### కోట్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా అశోక్

బంట్వారం (కోట్‌పల్లి), జూలై4: మండల పరిషత్ పాలక మండలి పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం మండల పరిషత్ కు జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ టి అశోక్‌ను గురువారం ప్రత్యేకాధికారిగా నియమించింది. దీంతో ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను చేపట్టారు. అనంతరం స్థాని క సిబ్బందితో వివిధ సమస్యలపై చర్చిం చారు.


#### జిన్నారం పాఠశాలను సందర్శించిన ప్రత్యేకాధికారి

మండల పరిధిలోని జిన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న నీటి ట్యాంక్, పైప్‌లైన్‌లు సక్రమంగా లేవని, వాటిని మరమ్మతులు చేయాలని వీవోకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో డానియల్ ఉన్నారు.

## శుభాకాంక్షలు..



పెద్దేముల్, జులై 4 : కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన మంబాపూర్ గ్రామానికి చెందిన సాయిని నారాయణ రెడ్డిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంబాపూర్‌లోని ఆయన నివాసంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు,సిద్రాల శ్రీనివాస్, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ జితేందర్ రెడ్డి, పెద్దేముల్ సొసైటీ డైరెక్టర్ రవి శంకర్, మైపూజ్‌లు నారాయణ రెడ్డిని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కోట్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనను కోరారు.



పూడూరు, జూలై 4 : పదవీ కాలం ముగిసిన ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు సురేందర్, లక్ష్మణ్, ఆరిఫ్, బండల నాగమణి, సల్మాబేగం, యాదమ్మ, మస్రత్‌అధిల్‌ను ఎంపీడీవో పాండు ఆధ్వర్యంలో పూడూరు మండల కేంద్రంలో గురువారం సన్మానించారు.

## ప్రజాప్రతినిధులకు ఘనంగా వీడ్కోలు



బొంరాస్‌పేట, జూలై 4 : గురువారంతో పదవీకాలం ముగిసిన ఎంపీటీసీలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ హేమీబాయి, వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీలు తిరుపతయ్య, జగదీశ్, వెంకటమ్మ తదితరులు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, పార్టీ నాయ కుడు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

కులకచర్ల, జూలై 4 : కులకచర్ల మండలాన్ని అభివృద్ధి చేసేదిశగా అధికారులు విధులు నిర్వహించాలని కులకచర్ల మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బాబు మోసెస్ అన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పనులను సక్రమంగా నిర్వహించాలని, సమయానుకూలంగా నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. కింది స్థాయి అధికారులు సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కరీమ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ధారూరు మండల ప్రత్యేక అధికారిగా మల్లేశం

ధారూరు.జూలై 4: ధారూరు మండల ప్రత్యేక అధికారిగా వికారాబాద్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎస్.మల్లేశం గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు ధారూరు ఎంపీడీవో నర్సింహులు తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం ముగిసినందున వికారాబాద్ జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారిగా ఎస్.మల్లేశం(డిఎస్‌సీడీవో)ను నియమించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## సేవ చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు



పరిగి, జూలై 4: ఐదు సంవత్సరాలపాటు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించినందుకు పరిగి మండల ప్రజలకు, పార్టీ పెద్దలకు మాజీ జడ్పీటీసీ బి.హరిప్రియ ధన్యవాదాలు తెలిపారు. అయిదేళ్ల కాలంలో పరిగి మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు సేవ చేశామని చెప్పారు. పదవీకాలం ముగిసిన ప్పటికీ ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDI JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT SHADNAGAR
OS No.167 of 2024
Between:
Kommanapalli Ganapthi Rao and others ...Plaintiffs
And
The Tahsildar
Shadnagar Mandal and All Concerned ...Defendants
To.
All concerned.
My client Kommanapalli Ganapathi Rao and others have filed suit in OS.No. 167/2024 on the file of Additional Junior Civil Judge, Shad Nagar seeking Declaration of Legal Heirs To declare the plaintiffs are the legal heirs of late Kommanapalli Laxmi in respect of plaint schedule A property I.e. open plot admeasuring 225 sq yds in Sy No 523/A3 & 524/AA3. E1,E2,E3,E4, E5 situated at Suvarna City, Nadigama Revenue Village, Mekaguda, Kothur Mandal, Ranga Reddy District, bounded by North: Plot No 75, South: Plot No 77, East: Plot No 93, West: 33 ft wide road and Schedule B property i.e. semi finished house constructed with plinth area of 1499.95 sft on Plot No 299 admeasriung 278 sq yds situated at Agrahrampotlapally village & Grampanchayat, Raipur Mandal, Ranga Reddy District, bounded by: North: Proposed 40 ft wide road, South: Plot No 298, East: Proposed 40 ft wide road, West: Plot No 280 as the legal heirs of late Kommanapalli Laxmi. The Hon'ble court was pleased to post the matter on 09.07.2024 and you are hereby directed to appear before this Hon'ble Court on 09.07.2024 at 10.30 AM as otherwise the matter will be decided accordingly.
M/s. RAJA GOPALLAVAN TAYI, ADVOCATE
Flat No. 104, Vijaya Tower, Nagarjuna Nagar, Ameerpet, Hyderabad, A.P., India-73,
Phone: 9848227025

## మండల ప్రత్యేకాధికారిగా డీఏవో గోపాల్



ప్రత్యేకాధికారి గోపాల్‌ను సన్మానిస్తున్న మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు

నవాబుపేట, జూలై 4 : ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల, పదవీ కాలం ముగియడంతో నవాబుపేట మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వ్యవసాయాధికారి గోపాల్‌కు ఉన్నతాధికారులు గురువారం బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన గోపాల్‌ను ఎంపీడీవో అనురాధ స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధివిధానాలను పాటిస్తూ ప్రజలతో మమేకం కావాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అజయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రీతం నాయక్, మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## మండల సమగ్రాభివృద్ధికృషి చేస్తా

### పెద్దేముల్ మండల స్పెషల్ ఆఫీసర్ బి.సత్యనారాయణ



మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణను సన్మానిస్తున్న ఎంపీడీవో జర్నప్ప

పెద్దేముల్, జూలై 4: మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తాండూరు మైన్స్ ఏడీ, పెద్దేముల్ మం డల స్పెషల్ ఆఫీసర్ బి.సత్యనారాయణ అన్నారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీడీవో జర్నప్ప సమక్షంలో మండల స్పెషల్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్య వచ్చిన గ్రామ, మండల స్థాయి అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని,ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే ఆ సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణను ఎంపీడీవో జర్నప్ప, నాయకులు పి.మహిపాల్ రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962